క్లుప్తంగా

కాంగ్రెస్‌లో చేరిక


పార్టీలోకి ఆహ్వానిస్తున్న మక్కాన్‌సింగ్

రామగుండం: రామగుండం పట్టణ పరిధిలోని 21వ డివిజన్‌కు చెందిన పలువురు బీఆర్‌ఎస్ నాయకులు ఆదివారం కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారికి డీసీసీ అధ్యక్షుడు మక్కాన్‌సింగ్‌ఠాకూర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పట్టణంలోని సండే మార్కెట్‌కు చెందిన ఓదెల రాజమౌళి ఆధ్వర్యంలో వంద మంది యువకులు కాంగ్రెస్‌లో చేరారు. మాజీ కార్పొరేటర్లు ఇసంపెల్లి అంజులు, నస్రీన్‌బేగం, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈదునూరి హరిప్రసాద్, రషీద్, సింగం కిరణ్‌కుమార్‌గౌడ్, రాజేష్, సాదు రమేశ్, గౌస్‌బాబా, అప్పాసి శ్రీనివాస్, తాజ్, సిరిశెట్టి సతీష్, బొద్దుల శంకర్, అల్లి శంకర్, పీక అరుణ్, అత్హర్‌పాషా తదితరులున్నారు.

ఎస్సీసెల్ జిల్లా కన్వీనర్‌గా శంకర్

కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్‌గా అంతర్గాం మండల పరిధిలోని ముర్మూర్‌కు చెందిన గజెల్లి శంకర్‌ను నియమించినట్లు డీసీసీ అధ్యక్షుడు మక్కాన్‌సింగ్‌ఠాకూర్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం నియామక ఉత్తర్వులు అందించారు. తన నియామకానికి కృషి చేసిన మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు పెండ్యాల మహేశ్, ఎస్సీ సెల్ ప్రతినిధి కల్వల శ్రీనివాస్‌లకు గజెల్లి శంకర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

వైద్యులు సమయ పాలన పాటించాలి

జూలపల్లి: మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వైద్యసిబ్బంది సమయ పాలన పాటించడం లేదని బీజేపీ సోషల్ మీడియా మండల కన్వీనర్ ఆంజనేయులు ఆధ్వర్యంలో ఆదివారం ధర్నా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ వైద్య సిబ్బంది సమయపాలన పాటించకపోవడంతో రోగులు ఇబ్బంది పడుతున్నారన్నారు. నాయకులు మహేశ్, రమేశ్, తదితరులున్నారు.

దరఖాస్తు అందజేత



గోదావరిఖని: రామగుండం నియోజకవర్గం బీజేపీ అభ్యర్థిగా రావుల రాజేందర్ ఆదివారం దరఖాస్తు చేశారు. హైదరాబాద్‌లోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఇన్‌చార్జి ఉమాశంకర్‌కు దరఖాస్తు అందజేశారు.

విద్య, ఉద్యోగవకాశాల కల్పనే లక్ష్యం


రామగుండం: ఉచిత నాణ్యమైన విద్య, కార్పొరేట్ వైద్యం, నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించడమే లక్ష్యంగా పార్టీ పని చేస్తోందని విద్యార్థుల రాజకీయ పార్టీ ప్రతినిధి తమ్మెర మన్మోహన్ అన్నారు. పార్టీ కార్యాలయంలో కార్పొరేషన్ పరిధిలోని వివిధ డివిజన్లకు చెందిన పలువురు యువకులు వీఆర్‌పీలో చేరగా కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ అధ్యక్షుడు పల్లె సూరన్న, గుండా క్రాంతి, బుట్టి శ్రీనివాస్, నాజీర్‌గౌస్, కుమార్, రాయమల్లు, కూడెల్లి మల్లేశ్, సతీశ్, ఓంకార్ తదితరులున్నారు.

12నుంచి క్రీడాపోటీలు

ఓదెల: మండలంలోని కనగర్తి హైస్కూల్‌లో ఈనెల 12,13,14 తేదీల్లో ఎస్‌జీఎఫ్‌ఐ క్రీడా పోటీలు నిర్వహించిననున్నట్లు ఎంఈవో ఆరెపల్లి రాజన్న పేర్కొన్నారు. 12న బాలికలకు ,13న బాలురకు ఖోఖో, కబడ్డీ వాలీబాల్ పోటీలు జరుగుతాయన్నారు. 14న బాలబాలికలకు అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పోటీల్లో పాల్గొనే బాలురు, బాలికలు సోమవారం ఉదయం 11 గంటల్లోపు పీఈటీలు ప్రణయ్, విష్ణును సంప్రదించాలన్నారు.

సుల్తానాబాద్ : ఈనెల 12 నుంచి 14వ తేదీ వరకు ఎస్‌జీఎఫ్ క్రీడలు నిర్వహిస్తున్నట్లు ఎస్‌జీఎఫ్ మండల కన్వీనర్ డి. రమేశ్ తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించే పోటీలకు 13న బాలురకు ఖో ఖో, కబడ్డీ, వాలీబాల్ పోటీలు, 14న బాల బాలికలకు అథ్లెటిక్స్ 100 , 200 800 మీటర్ల పరుగు పందెం, షాట్‌పుట్, డిస్కస్ త్రో, లాంగ్ జంప్ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు 9490 674 874 సంప్రదించాలన్నారు.

నియామకం


వర ప్రసాద్

సుల్తానాబాద్ : పట్టణానికి చెందిన ఉట్ల వరప్రసాద్‌ను అసెంబ్లీ ఎన్నికలు- 2023 కాంగ్రెస్ పార్టీ ట్రైనింగ్ కమిటీ సభ్యుడిగా నియమించినట్లు జాతీయ కార్యదర్శి వేణుగోపాల్ ఉత్తర్వులు జారీచేశారు. వరప్రసాద్ యూత్ కాంగ్రెస్ పార్లమెంట్ అధ్యక్షుడిగా పనిచేశారు. గతంలో పలు రాష్ట్రాలకు ఎన్నికలు ఇన్‌చార్జిగా వ్యవహరించారు. నియామకానికి సహకరించిన పలువురికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు

గుంతల రోడ్లు.. తప్పని తిప్పలు

- భారీ టిప్పర్లు నడవడంతో ధ్వంసమైన రోడ్లు
- జిల్లా కేంద్రం వెళ్లాలంటేనే జంకుతున్న వాహనదారులు
- మరమ్మతు చేయాలంటున్న ప్రజలు


గుంతలమయంగా జూలపల్లి-పెద్దపల్లి రోడ్డు

జూలపల్లి: మండలంలోని గుంతలరోడ్లతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. మండలకేంద్రం నుంచి ఎటువైపు వెళ్లినా ఇబ్బందులు తప్పడం లేదు. లింకు రోడ్లతో పాటు జిల్లా కేంద్రానికి డబుల్ రోడ్డు మంజూరుకు ప్రొసీడింగ్స్ వచ్చినా టెండర్లు కాకపోవడంతో రోడ్ల నిర్మాణం ప్రారంభం కాలేదు. పెద్దాపూర్ రాజుల గుట్ట నుంచి కంకరలోడ్‌తో వెళ్తున్న టిప్పర్లతో జూలపల్లి, పెద్దపల్లి రోడ్డు గుంతలు పడి ప్రయాణం నరకంగా మారింది. దీంతో పెద్దపల్లికి వెళ్లేందుకు వాహనదారులు జంకుతున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో కుమ్మరికుంట మీదుగా వెళ్తున్నారు. భారీ వాహనాలు, అధిక లోడుతో వెళ్తుండటంతో కార్లు, ఇతర వాహనాలు చెడిపోతున్నాయని యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నిధులు మంజూరైనా..

మండలానికి పంచాయతీ రాజ్, జిల్లా పరిషత్ నుంచి రోడ్లకు నిధులు మంజూరు చేస్తూ ప్రభుత్వం ప్రొసీడింగ్స్ అందించినా పనులు ప్రారంభం కాకపోవడంతో వాహనదారులు అవస్థలు పడుతున్నారు. ఇటీవల కురిసిన ఎడతెరిపిలేని వర్షాలతో మండలంలోని రోడ్లు మరింత అధ్వాన్నంగా తయారయ్యాయి. కాచాపూర్, తుర్కల మద్దికుంట, కటికెనపల్లి, కాచాపూర్, జూలపల్లి నుచి జిల్లా కేంద్రానికి డబుల్ రోడ్డు మంజూరుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినా పనులు ఎప్పుడు ప్రారంభమవుతాయోనని గ్రామాల ప్రజలు ఎదురుచూస్తున్నారు. పనులు ప్రారంభించే వరకు మరమ్మతులు చేపట్టాలని ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

ఇబ్బంది పడుతున్నాం



పెద్దపల్లి వెళ్లే రోడ్డు పూర్తిగా ధ్వంసం కావడంతో వాహనాలపై వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నా. రోడ్డు వేసే వరకు గుంతలు పూడ్చి ప్రమాదాలు జరగకుండా చూడాలి. కుమ్మరికుంట, కీచులాటపల్లె నుంచి జిల్లా కేంద్రానికి వెళ్తున్నాం. – వెంకటరమణ, జూలపల్లి

రోడ్డు నిర్మాణం చేపట్టాలి



పెద్దపల్లి నుంచి మండల కేంద్రానికి రోడ్డు నిర్మాణం త్వరగా చేపట్టాలి. పని నిమిత్తం జిల్లా కేంద్రానికి వెళ్లేందుకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గుంతల రోడ్లతో ప్రమాదాల జరిగే అవకాశం ఉంది.
– గుమ్మడి లక్ష్మణ్, వడ్కాపూర్

అధిక లోడ్‌తో వెళ్తున్నాయి



టిప్పర్లు అధిక లోడ్‌తో వెళ్తుండటంతో రోడ్డు పూర్తిగా గుంతలమయమై రోడ్డుగుండా ప్రయాణించాలంటే అవస్థలు పడుతున్నాం. తొందరగా రోడ్డు పనులు చేపట్టి ఇబ్బందులు తొలగించాలి.
– ఐల రాజయ్య, వాహనదారుడు, జూలపల్లి

రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలి


సుల్తానాబాద్: మాట్లాడుతున్న ఎస్సై అశోక్ రెడ్డి

ఎలిగేడు/జూలపల్లి: రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని జూలపల్లి ఎస్సై వెంకటకృష్ణ అన్నారు. రామగుండం సీపీ రెమా రాజేశ్వరి, పెద్దపల్లి డీసీపీ వైభవ్‌గైక్వాడ్, ఏసీపీ ఎడ్ల మహేశ్ ఆధ్వర్యంలో ఈనెల 13న పెద్దపల్లిలోని కాలేజీ గ్రౌండ్‌లో పెద్దపల్లి సబ్ డివిజన్ పోలీసులు నిర్వహించే మెగాబ్లడ్ డొనేషన్ క్యాంపుకు ఎలిగేడు, జూలపల్లి మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులు, పాత్రికేయులు, కుల సంఘాల నాయకులు, యువకులు హాజరై రక్తదానం చేయాలని ఎస్సై కోరారు.

రక్తదానం చేసేందుకు ముందుకురావాలి

సుల్తానాబాద్ : ఈనెల 13న జిల్లాకేంద్రంలో నిర్వహించే రక్తదాన శిబిరానికి ఎక్కువసంఖ్యలో యువత పాల్గొని విజయవంతం చేయాలని ఎస్సైలు విజేందర్, అశోక్ రెడ్డి కోరారు. ఆదివారం మండలంలోని కాట్నపల్లిలో రామేశ్వరాలయం ముందు యువకులతో సమావేశం నిర్వహించారు. ఆరునెలలకోసారి రక్తదానం చేయాలని, ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ రక్తదానం చేసేందుకు ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో వీపీవో తిరుపతిరావు, తదితరులున్నారు.

పథకాల పేరుతో మభ్యపెడుతున్న ప్రభుత్వం

జూలపల్లి: వెనుకబడిన తరగతులకు బీసీబంధు పేరుతో ప్రభుత్వం మభ్యపెడుతోందని బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షుడు తోట వెంకటేశ్ పటేల్ ఆరోపించారు. ఆదివారం మండలంలోని కుమ్మరికుంటలో మన ఊరు-మన ఉష కార్యక్రమాన్ని నిర్వహించారు. గడపగడపకూ ఏనుగు గుర్తును చూపిస్తూ బీఎస్పీ అధికారంలోకి వస్తే హామీలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్, బీజేపీ ఓటు బ్యాంకుగానే చూస్తున్నాయన్నారు. బీఎస్పీ నియోజక వర్గ మహిళా కన్వీనర్ అరుణ, కో కన్వీనర్ అఖిల, మండల అధ్యక్షుడు సీపెల్లి కొమురయ్య, నాయకులు చిన్న మల్లేశం, లక్ష్మణ్, కాల్వ శ్రీరాంపూర్ మండల అధ్యక్షుడు రవికుమార్, చంద్రశేఖర్, తదితరులున్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి


మంచినీటి బావిని పరిశీలిస్తున్న కమిషనర్

సుల్తానాబాద్ : సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రతిఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ అన్నారు. ఆదివారం పట్టణంలోని శాస్త్రీనగర్, పలు కాలనీలను సందర్శించారు. మంచినీటి బావిని పరిశీలించి అందులో బ్లీచింగ్ చల్లాలన్నారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. విషజ్వరాలు ప్రబలుతున్నందున ప్రజలు కాచి చల్లార్చిన నీటినే తాగాలని సూచించారు. ఆయన వెంట కౌన్సిలర్ తిరుపతి తదితరులున్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు కల్పించాలి



పాలకుర్తి: ప్రభుత్వ పాఠశాలల్లో కళాశాలల్లో కనీస వసతులు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని ఏఐఎస్‌ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం ఆరోపించారు. ఆదివారం మండలకేంద్రంలో నిర్వహించిన ఏఐఎస్‌ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో కనీసం తాగునీరు, మూత్రశాలలు, మరుగుదొడ్లు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం పట్టనట్లుగా వ్యవహరిస్తుందన్నారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని, ప్రభుత్వ పాఠశాలల మూసివేతను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఏఐఎస్‌ఎఫ్ మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా జాడి శ్రీకాంత్, ఉపాధ్యక్షుడిగా దుర్గం లెనిన్, కార్యదర్శిగా జాడి సురేశ్, కోశాధికారిగా అజయ్, సహాయ కార్యదర్శిగా శివకృష్ణను ఎన్నుకున్నారు.

రోడ్డుమధ్యలో విద్యుత్ స్తంభం


నిట్టూరులో రోడ్డు మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభం

పెద్దపల్లి రూరల్: మండలంలోని నిట్టూరు గ్రామంలోని (ఎనిమిదో వార్డు) సీసీరోడ్డు మధ్యలో విద్యుత్ స్తంభం ఉండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సీసీరోడ్డు వేసే సమయంలో విద్యుత్ స్తంభాన్ని పక్కన ఏర్పాటు చేయాల్సి ఉన్నా విద్యుత్ అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. పంచాయతీ కార్యాలయం పక్కనే మరో స్తంభం ప్రమాదకరంగా ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఉపసర్పంచ్ గిర్నేని సంపత్‌రావు పేర్కొన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి గ్రామంలో ఉన్న విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని కోరారు. విద్యుత్ స్తంభాలను పక్కన ఏర్పాటు చేసేందుకు అవసరమైన సామగ్రి కోసం దాదాపు రూ.లక్షా 30వేల అంచనా వేసినట్లు అధికారులకు తెలిపామని లైన్ ఇన్‌స్పెక్టర్ అబ్దుల్ రహీం తెలిపారు. ప్రజలు సహకరిస్తే సమస్యలు పరిష్కరిస్తామన్నారు.

చాకలి ఐలమ్మకు ఘన నివాళి

సుల్తానాబాద్/ కమాన్‌పూర్/ జ్యోతినగర్, ఫెర్టిలైజర్ సిటీ/ జూలపల్లి, ముత్తారం /గోదావరిఖని టౌన్, యైటింక్లయిన్ కాలనీ/రామగిరి: తెలంగాణ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతిని ఆదివారం పెద్దపల్లి, రామగుండం, మంథని నియోజకవర్గాల్లో నిర్వహించారు. రజకసంఘాల ఆధ్వర్యంలో ఐలమ్మ చిత్రపటాలకు, విగ్రహాలకు పూల మాల వేసి నివాళి అర్పించారు. అనంతరం ఐలమ్మ సేవలను పలువురు కొనియాడారు. కార్యక్రమంలో రజక సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, పలు పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



కమాన్‌పూర్ : ఐలమ్మ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు


జూలపల్లి : రజక సంఘం భవనంలో..


గోదావరి ఖని టౌన్ : ఐలమ్మ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న రజక సంఘం నాయకులు


ఫెర్టిలైజర్ సిటీ : చాకలి ఐలమ్మ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న నాయకులు

భవన నిర్మాణ కార్మికులకు అండగా ఉంటా

- ఎమ్మెల్యే కోరుకంటి చందర్


ప్రవేశద్వార స్థాపన పూజల్లో ఎమ్మెల్యే చందర్

గోదావరిఖని: భవననిర్మాణ కార్మికులకు అండగా ఉంటానని ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. ఆదివారం స్థానిక సిరి ఫంక్షన్ హాల్‌లో భవన నిర్మాణ కార్మికుల ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. భవన నిర్మాణ కార్మికులకు రూ.2 లక్షల ప్రమాదబీమాను అందిస్తామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు, నాయకులు కౌశిక హరి, కార్పొరేటర్ స్వరూప, రామస్వామి, బాల రాజ్‌కుమార్, మాదాసు రాంమూర్తి తదితరులు పాల్గొన్నారు.

పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

రామగుండం: పట్టణంలోని శ్రీరామునిగుండాలపై ఉన్న శ్రీరామపాదక్షేత్రంలో శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ గర్భగుడి ప్రవేశద్వారం ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించగా ఎమ్మెల్యే చందర్ పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో రామునిగుండాలు, శ్రీరామపాదక్షేత్రం పర్యాటకంగా గుర్తింపు పొందుతుందన్నారు. డిప్యూటీ మేయర్ అభిషేక్‌రావు, ఒకటో డివిజన్ కార్పొరేటర్ శ్రీనివాస్, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్, అధికార ప్రతినిధి నారాయణదాసు మారుతి, గంగాధర్, చింటూ తదితరులున్నారు.

గోదావరిఖనిటౌన్: అడ్డగుంటపల్లిలోని ఎస్‌ఎస్ ఫంక్షన్ హాల్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన దళిత సామాజిక హక్కుల పరిరక్షణ సమితి ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే చందర్ హాజరయ్యారు. అనంతరం సమితి అధ్యక్షుడు చిలుక ప్రసాద్ మాట్లాడారు. నాయకులు పీటీ స్వామి, డాక్టర్ ఆనంద్‌బాబు, శ్రీనివాస్, శివ, పర్వతాలు, వడ్డేపల్లి అరుణ్, శ్రీహరి, దేవి లక్ష్మీనర్సయ్య, రమేశ్, నర్సయ్య, ఎల్లయ్య, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం


సమావేశమైన పూర్వ విద్యార్థులు


సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం అన్నపూర్ణ కాలనీలోని విశ్వశాంతి హైస్కూల్‌లో 2004-05లో చదివిన పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. అప్పటి జ్ఞాపకాలను నెమరువేసుకొని ఒకరికొకరు యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. గురువులకు జ్ఞాపికలు అందించి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కిషోర్, మధు, ప్రభాకర్, లక్ష్మణ్‌రావు, విద్యార్థులు సంతోష్, అనిల్, మోసీన్, మోహన్, సంజు, ప్రసాద్, నవ్య, మంజుల, సౌజన్య, రీనా, శ్వేత, తదితరులు పాల్గొన్నారు.

సుల్తానాబాద్ : మండలంలోని గర్రెపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో 1995-1996 సంవత్సరంలో పదో తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఒకకొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. తాము అందించిన రూ.25 వేలతో పాఠశాలలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ప్రారంభించారు. గురువులు నర్సయ్య, సత్తయ్య, మల్లారెడ్డి, విఠల్, లింగయ్యను ఘనంగా సత్కరించారు. పూర్వ విద్యార్థులు, జ్యోత్స్న, మంగ, శైలజ, వందన, శారద, వేణు, శ్రీను, హరీశ్, అమర్, శ్రీధర్, రవి, సంపత్, కరుణాకర్, కొమురయ్య, స్వామి పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన ముదిరాజ్, పద్మశాలీలు


పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే శ్రీధర్ బాబు

ముత్తారం: మండలంలోని ఖాజీపల్లి బీఆర్‌ఎస్ చెందిన యాదవ, ముదిరాజ్, పద్మశాలీ కులస్తులు పలువురు ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారంలో మంథని ఎమ్మెల్యే, కాంగ్రెస్ మెనిఫెస్టో కమిటీ చైర్మన్ దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరినట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ తెలిపారు. సల్లూరి కిట్టు, భాషవేన అశోక్, రాజ్‌కుమార్, ఎల్లయ్య, రాజయ్య, గాదె ఐలయ్య, అబ్బు మల్లారెడ్డితో పాటు పలువురు పార్టీలో చేరినట్లు ఆయన తెలిపారు. కాంగ్రెస్ నాయకులు మద్దెల రాజయ్య, బియ్యని శివకుమార్, జంగ మోహన్‌రెడ్డి, జగన్‌రెడ్డి, పంజాల కుమారస్వామి, మదాసి రాజయ్య, గోడేటి హరీశ్ పాల్గొన్నారు.

బీఎస్పీకి అండగా నిలవాలి


పార్టీలోకి ఆహ్వానిస్తున్న హనుమయ్య

పెద్దపల్లిరూరల్: రానున్న ఎన్నికల్లో బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారు బీఎస్పీకి అండగా నిలవాలని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాసరి హనుమయ్య అన్నారు. పెద్దపల్లిలో పలు మండలాలు, గ్రామాల నుంచి పిట్టల శివ, శారద ఆధ్వర్యంలో పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. బీఆర్‌ఎస్, బీజేపీ బడుగు, బలహీనవర్గాల సంక్షేమాన్ని విస్మరిస్తున్నాయన్నారు. నాయకులు మొండయ్య, గట్టయ్య, శ్రీనివాస్, కిరణ్, మల్లయ్య, రాజశేఖర్, కొమురయ్య, నర్సయ్య, స్వామి, అజయ్, అఖిల్, సాగర్, కుమారస్వామి, అనిల్, వంశీ, నాగరాజు, జగ్గయ్య, తదితరులున్నారు.

పద్మశాలీ కార్యవర్గం

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలం మూలసాల పద్మశాలీ సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. సర్పంచ్ శంకరయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో సంఘ అధ్యక్షుడిగా మామిడి కొమురయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా బాపన్న, ప్రధాన కార్యదర్శిగా రాజేశం, జాయింట్ సెక్రటరీగా శ్రావణ్ కుమార్, కోశాధికారిగా అచ్చయ్య, ఐదుగురు కార్యవర్గ సభ్యులను నియమించినట్లు శంకరయ్య తెలిపారు.

అధ్యక్షుడిగా రవీందర్

జిల్లా మున్నూరు కాపు ప్రభుత్వ ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు ఆదివారం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సంఘం నూతన అధ్యక్షుడిగా రవీందర్, ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ రమాకాంత్, కోశాధికారి శ్రీధర్‌ను ఎన్నుకున్నారు. సహ అధ్యక్షుడిగా వీర లక్ష్మణ్, ఉపాధ్యక్షులుగా జ్యోతి, సంపత్‌కుమార్ నియమితులయ్యారు.

ప్రసాదాల కౌంటర్ ప్రారంభం

కమాన్‌పూర్: మండలకేంద్రంలోని శ్రీ ఆదివరాహస్వామి ఆలయంలో దేవస్థానం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నిత్య ప్రసాదాల కౌంటర్‌ను ఆదివారం ఆలయ చైర్మన్ ఇనగంటి ప్రేమలత ప్రారంభించారు. కార్యక్రమంలో ఈవో కాంతారెడ్డి, డైరెక్టర్లు బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

భూమిపూజ

పెద్దపల్లిరూరల్: మండలంలోని తుర్కల మద్దికుంటలో శ్రీ రామాలయ నిర్మాణానికి భూమిపూజ చేశారు. సర్పంచ్ జయప్రద దంపతులు, వైస్ ఎంపీపీ రాజయ్య దంపతులతో పాటు ఆలయ కమిటీ చైర్మన్ కిష్టయ్య, రాంచందర్, స్వామి, తిరుపతి, సంపత్‌రెడ్డి, లక్ష్మయ్య, పలువురు పూజల్లో పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

పౌష్టికాహారం తీసుకోవాలి

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం కార్పొరేషన్ 38వ డివిజన్ ఇందిరానగర్‌లో ఆదివారం గర్భిణులకు నీడ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పౌష్టికాహారం అందించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త రజిత, గర్భిణులు, తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ చాలీసా పారాయణం

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం పర్మనెంట్ టౌన్‌షిప్‌లోని శ్రీ అభయాంజనేయస్వామి ఆలయంలో హనుమాన్ ఆలయంలో సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం కార్యక్రమం నిర్వహించారు. అర్చకులు రుద్రభట్ల శ్రీకాంత్ శర్మ ఆధ్వర్యంలో భక్తులు హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలను స్వీకరించారు.

ఘనంగా బీమన్న బోనాలు

జూలపల్లి: మండలంలోని కుమ్మరికుంటలో బీమన్న బోనాలను మున్నూరు కాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. స్వామివారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించారు. మాజీ ఎమ్మెల్యే విజయరమణరావు, మాజీ బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు, ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మనోహర్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. సర్పంచ్ సంతోశ్‌రావు, ఎంపీటీసీ మల్లేశ్ యాదవ్, ఉపసర్పంచ్ మల్లేశ్, మున్నూరు కాపు సంఘం నాయకులు పాల్గొన్నారు.